ఈనాడు
తూర్పుగోదావరి
శనివారం 5 మే 2018 •• 16 పేజీలు




కార్యక్రమంలో మాట్లాడుతున్న నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రత్యేకాధికారి గంటా సుబ్బారావు

## డిగ్రీ కళాశాలల్లో ఫౌండేషన్ కోర్సులు

భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే: ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని యూనివర్సిటీ, అనుబంధ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు సద్వినియోగం చేసుకోవాలని జేఎన్టీయూకే ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్. రామాకృష్ణారావు అన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ), డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్, ఎంట్రప్రెన్యూర్‌షిప్ అండ్ ఇన్నోవేషన్ సంయుక్తాధ్వర్యంలో సెన్సిటైజేషన్ ప్రోగ్రాం టు ఆపరేషనలైజ్ సీమెన్స్ ఎంటర్స్ ఇన్ ఈస్ట్ గోదావరి క్లస్టర్ అనే కార్యక్రమాన్ని శుక్రవారం వర్సిటీ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి వీసీ మాట్లాడుతూ ఒక పరికరం ఎలా పనిచేస్తుంది, దాని పనితీరుపై అవగాహన పెంచుకొని ప్రయోగ పద్ధతిలో విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. వర్సిటీ ఆధ్వర్యంలో త్వరలో టెక్నికల్ ఎగ్జిబిషన్‌లను నిర్వహించి నూతన పరికరాలపై అవగాహన కల్పిస్తామన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రత్యేక కార్యదర్శి ప్రొఫెసర్ గంటా సుబ్బారావు మాట్లాడుతూ ఐఐటీల్లో లేనటువంటి ఆధునిక ల్యాబ్ సౌకర్యాలను స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లలో నెలకొల్పి స్కిల్ సెట్‌ను అభివృద్ధి పరుస్తున్నామన్నారు. ఇటీవల కియా మోటార్స్ ప్రతినిధులు అనంతపురం జేఎన్టీయూకే విద్యార్థులను అధిక సంఖ్యలో ఉద్యోగాలకు ఎంపిక చేసుకుందన్నారు. భవిష్యత్తులో పాఠ్య ప్రణాళికను ప్రాక్టికల్ ఓరియంటెడ్ రూపకల్పన చేసి వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. డిగ్రీ కళాశాలల్లో 10 ఫౌండేషన్ కోర్సులు ప్రారంభించి వాటిలో విషయ పరిజ్ఞానం కంటే నైపుణ్యాభివృద్ధి పొందేలా పాఠ్య ప్రణాళికలను మార్చనున్నామన్నారు. ఏరోస్పేస్, షిప్ బిల్డింగ్, ఎనర్జీ తదితర విభాగాల్లో 200 ల్యాబ్‌లను ప్రారంభించి 272 మంది శిక్షకులను నియమించి త్రీడీ కంటెంట్‌తో శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. డిజైన్ టెక్ సీనియర్ ప్రాజెక్టు మేనేజరు హరిప్రసాద్, ప్రాజెక్టు మేనేజరు డాక్టర్ బి. నాగేశ్వరరావు, సంస్థ కన్సల్టెంట్ ఎన్.శైలజ, రెక్టార్ పూర్ణానందం, ఓఎస్‌డీ కేవీ రమణ, జేఎన్టీయూ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇతర రాష్ట్రాల విద్యార్థులకు ర్యాంకులు

**భానుగుడిసెంటర్, న్యూస్‌టుడే:** ఏపీ ఎంసెట్ పరీక్ష రాసిన ఇతర రాష్ట్రాల ఇంటర్ బోర్డు విద్యార్థులకు త్వరలోనే ర్యాంకులు కేటాయించి ఆన్‌లైన్‌లో ఉంచుతామని ఏపీ ఎంసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ సీహెచ్ సాయిబాబు అన్నారు. ఇతర రాష్ట్రాల బోర్డు విద్యార్థులు సుమారు 11 వేలు మంది రాయగా వీరిలో సుమారు 5 వేల మందికి ర్యాంకులు కేటాయించి ఆన్‌లైన్‌లో పొందుపరిచామన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఇంటర్ బోర్డు ఫలితాలు కేటాయించడం ఆలస్యమవ్వడం వల్లే ఈ జాప్యం జరుగుతుం దన్నారు. ఇంటర్ ఫలితాలు వచ్చిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దర ఖాస్తులు నింపి ఇంటర్ ఫలితాల మార్కుల జాబితాను జతచేసి పంపిస్తే వారికి వెంటనే ర్యాంకులు కేటాయిస్తామన్నారు.